క్లుప్తంగా

పంటల పరిశీలన



జాల గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలిస్తున్న ఏఓ మాధవి

రాజాపేట : మండంలోని పలు గ్రామాల్లో ఈదురుగాలులతో దెబ్బతిన్న పంటపొలాలను శనివారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా జాల, కుర్రారం, పాముకుంట, సింగారం తదితర గ్రామాల్లో పర్యటించారు. సుమారు 30 ఎకరాల వరకు వరి, 27 ఎకరాల వరకు మామిడి తోటలు దెబ్బతిన్నట్లు ప్రాథమిక అంచనా వేసినట్లు మండల వ్యవసాయ అధికారిణి మాధవి తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నాణ్యమైన మెనూ అందించాలి



గుండాలలో వసతి గృహాలను పరిశీలిస్తున్న బీజేవైఎం నాయకులు

గుండాల : వసతి గృహాల్లో నాణ్యమైన మెనూ అందించాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని బీసీ సంక్షేమ వసతి గృహం, కస్తూరిబా పాఠశాల, మోడల్ స్కూళ్లను బీజేవైఎం ఆధ్వర్యంలో సందర్శించారు. విద్యార్థులకు వండి పెడుతున్న వంట సామగ్రిని పరిశీలించారు. వంట ప్రదేశంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, విద్యార్థులకు మెనూ సక్రమంగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల కలుషిత ఆహారంతో విద్యార్థుల ప్రాణాలు పోతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అ.ధ్యక్షుడు సింగారం రాజు, నాయకులు విజ య్‌భాస్కర్‌రెడ్డి, మచ్చ వివాకర్‌రెడ్డి, సాయితేజ, యాకయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికులకు దుస్తుల పంపిణీ



దుస్తుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కూరెళ్ల విఠలాచార్య

రామన్నపేట : వెల్లంకి గ్రామపంచాయతీ కార్మికులకు ఆచార్య కూరెళ్ల గ్రంథాలయం వ్యవస్థాపకుడు డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య శనివారం దుస్తులను పంపిణీ చేశారు. పారిశుద్ధ్యం మెరుగు పరచడంలో కార్మికుల కృషి వెల కట్ట లేనిదని అన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ బాధ్యులు బోగోజు గోవర్ధనాచారి, కూరెళ్ల నర్మద, తపతి, గ్రంథపాలకుడు తాటిపాముల స్వామి పాల్గొన్నారు.

సావిత్రమ్మ మృతి బాధాకరం



సావిత్రమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి తదితరులు

సంస్థాన్ నారాయణపురం: మహ్మదాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ మల్లేపల్లి సావిత్రమ్మ మృతి బాధాకరమని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురంలో ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట జెడ్పీటీసీ సభ్యురాలు భానుమతి ఉన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలి

మోత్కూరు : విద్యార్థులు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంచుకోవాలని మోత్కూరు ఎంపీడీఓ మండల పరిషత్ అభివృద్ధి అధికారి పోరెడ్డి మనోహర్‌రెడ్డి అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా శనివారం విద్యార్థులకు వ్యాస రచన, చిత్ర లేఖనం పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఇన్‌ఛార్జి జి.వెంకటేశ్వర్లు, సిబ్బంది చంద్రశేఖర్, శ్రీనివాస్, బి.అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

బీజేపీని గెలిపించాలి

చౌటుప్పల్ : దేశ ప్రగతికి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని జిల్లా టెలికాం అడ్వైజరీ బోర్డు సభ్యుడు రమనగోని శంకర్ కోరారు. మున్సిపాలిటీ పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు, అభివృద్ధితోపాటు పదేళ్లలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సాధించిన విజయాలను ప్రజ లకు వివరించారు. కార్యక్రమంలో కడారి అయిలయ్య, దాసోజు భిక్షమాచారి, నల్ల అంజయ్యయాదవ్, మట్టిపల్లి యాదగిరి, లింగస్వామి, జగన్, భాస్కర్, ఎర్ర గణేష్, బాతరాజు తరుణ్, నర్సింహ, తదితరులు ఉన్నారు.

వేగంగా సాగని కొనుగోళ్లు

- చౌటుప్పల్ మండల వ్యాప్తంగా 18ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
- పీఏసీఎస్–14, ఐకేపీ– 4చొప్పున..
- వాతావరణ మార్పులతో రైతుల ఆందోళన



వర్షం భయంతో ధాన్యం కుప్పలపై రైతులు కప్పిన టార్పాలిన్లు



కొనుగోలు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం

చౌటుప్పల్ : మండల వ్యాప్తంగా వరిపంట కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఇప్పటికే కోతలు పూర్తయిన పంటను ఆయా గ్రామాల పరిధిలో ఉన్న కొనుగోలు కేంద్రాలకు తరలించారు. విక్రయించేందుకు తాలు, మట్టిపెళ్లలు లేకుండా తూర్పార పట్టడం, మాయిశ్చర్ కోసం బాగా ఆరబోయడం వంటి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. అయితే ధాన్యం కొనుగోళ్లు మాత్రం మందకొడిగా సాగుతున్నాయని రైతులు అంటున్నారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులతో ఆందోళన చెందుతున్నారు.

మండల వ్యాప్తంగా ఇలా..

మండలంలో 26గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీ పరిధిలో 5 గ్రామాలు ఉన్నాయి. అందుకు సంబంధించి 18ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో చౌటుప్పల్, తాళ్లసింగారం, అంకిరెడ్డిగూడెం, పంతంగి, గుండ్లబావి, నేలపట్ల, ఎస్.లింగోటం, మందోళ్లగూడెం, జైకేసారం, పెద్దకొండూరు, మసీదుగూడెం, నక్కలగూడెం, కొయ్యలగూడెం, డి.నాగారం గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. వీటిలో కొయ్యలగూడెం, డి.నాగారం గ్రామాల్లో కొనుగోళ్ల ప్రారంభం కాలేదు. చిన్నకొండూరు, దండుమల్కాపురం, ఎనగండితండా, అల్లాపురం గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. చిన్నకొండూరు మినహా మిగతా గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్లు మొదలవ్వలేదు. పీఏసీఎస్ ఆధ్వర్యంలో 171మంది రైతుల వద్ద 46401బస్తాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 10మంది రైతుల వద్ద 1701బస్తాల ధాన్యం మాత్రమే ఇప్పటి వరకు కొనుగోలు చేశారు. కాంటా పూర్తయిన బస్తాలను ఎప్పటికప్పుడు మిల్లులకు రవాణా చేస్తున్నారు. ఈ సీజన్‌లో 1.50లక్షల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉంటుందని నిర్వహకులు అంచనా వేస్తున్నారు.

వాతావరణంలో మార్పుతో..

ధాన్యం కొనుగోళ్లు ప్రస్తుతం వేగంగా జరగడం లేదని రైతులు అంటున్నారు. సహజంగా కొనుగోళ్లు కొంత ఆలస్యం అయినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదు. కానీ ప్రస్తుతం వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పుల కారణంగా రైతులు ఆందోళనకు గురతున్నారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని రైతులు కోరుతున్నారు.

వేగంగానే ధాన్యం కొనుగోళ్లు



“ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వేగంగానే కొనసాగుతుంది. ఆయా కేంద్రాల్లో హమాలీలను అదనంగా నియమించాము. వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటి వరకు 18వేల క్వింటాళ్లు కొనుగోలు చేశాము.

– చింతల దామోదర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్, చౌటుప్పల్

కొనుగోళ్లలో వేగం పెంచాలి



“ఆరుగాలం శ్రమించి పండించిన పంటను అమ్ముకునేందుకు రైతులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఎప్పుడు వర్షం కురుస్తుందోనని భయపడుతున్నాము. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాల్లో కాంటా వేయడంలో వేగం పెంచాలి.

– కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, రైతు

రామన్నపేటలో బీజేపీ ఇంటింటి ప్రచారం



రామన్నపేటలో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

రామన్నపేట : బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ కార్యకర్తలు శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రధానమంత్రి మోదీ పథకాలను ఓటర్లకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, కట్కూరి భిక్షపతి, సిందం లింగయ్య, కూనూరు సుధాకర్, సుర్వి హరిబాబు, చిన్నపాక స్వామి, నకిరేకంటి సుదర్శన్, గుంటోజు కృష్ణమాచారి, గొరిగె బీరప్ప, మోటె చక్రపాణి, నకిరేకంటి రవి, గోర్ల రవి, కట్కూరి అరవింద్ పాల్గొన్నారు.

బూర నర్సయ్యను గెలిపించాలి

వలిగొండ : బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్యగౌడ్‌ను గెలిపించాలని ఆ పార్టీ నాయకులు శనివారం మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఏలె చంద్రశేఖర్, బందారపు లింగ స్వామి, రాచకొండ కృష్ణ, కమతాల అశోక్ రెడ్డి, బచ్చు శ్రీనివాస్, మారోజు అనిల్ కుమార్, దోగిపర్తి సంతోష్, అపిశెట్టి సంతోష్, మత్స్యగిరి, కొత్త రాం చంద్రమ్, వెంకటేశం, మురళి పాల్గొన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

మోటకొండూర్: ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు శివాణి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాలలో 350మంది విద్యార్థులను పరీక్షించి 40మందికి చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇందిర, నర్సయ్య, సుగుణ, యాకయ్య, ఆశాలు వాణి, కవిత ఉన్నారు.

వైభవంగా కంఠమహేశ్వర స్వామి కల్యాణం

తుర్కపల్లి : మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా శనివారం కంఠమహేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్‌ను నిర్వాహకులు సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్, కొండం నాగరాజు గౌడ్,పాల జెమ్మయ్య,ఎరుకల స్వామి, బాల్‌రాజ్, వెంకటేష్, పాల నరేష్ పాల్గొన్నారు.

ఎర్ర జెండా వారసులను ఆదరించాలి

- సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్



పులిగిళ్లలో మహిళను ఓటు అడుగుతున్న సీపీఎం అభ్యర్థి జహంగీర్

వలిగొండ : నిత్యం ప్రజల కోసం పోరాడే ఎర్ర జెండా వారసులను ఆదరించాలని సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండీ జహంగీర్ కోరారు. శనివారం మండలంలోని పులిగిళ్లలో సీపీఎం నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఆయనకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు సీపీఎం సీనియర్ నాయకుడు వరికుప్పల యాదయ్య రూ.10వేల విరాళం అందించారు. కార్యక్రమంలో కొమ్మిడి లక్ష్మారెడ్డి, కొండమడుగు నరసింహ, నారి ఐలయ్య, జగదీష్, మాటూరు బాలరాజు, ఆవనగంటి వెంకటేశం, సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేష్, కళ్లెం సుదర్శన్ రెడ్డి, వాకిటి వెంకట్‌రెడ్డి, కందడి సత్తిరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, దొడ్డి భిక్షపతి, వడ్డేమాన్ వెంకటయ్య, బుగ్గ ఐలయ్య, వేముల చంద్రయ్య, వరికుప్పల యాదమ్మ, వేముల రమణమ్మ, మౌనిక, వడ్డెమని ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించాలి

మోత్కూరు : భువనగిరి పార్లమెంటు సీపీఎం అభ్యర్థి ఎం.డి.జహంగీర్‌ను గెలిపించాలని కోరుతూ మోత్కూరులోని సుందరయ్య కాలనీలో శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి మాట్లాడారు. కార్యక్రమంలో రాచకొండ రాములమ్మ, కూరపాటి రాములు, కందుకూరి నర్సింహ్మా, మెతుకు అంజయ్య, తీగల సావిత్రి, గుండు లక్ష్మి, తహేరా, కళ్యాణి, శోభ, మంగమ్మ, స్వరూప, బక్కయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ బలోపేతానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న వేణుగోపాల్ యాదవ్

రాజాపేట : కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వేణు గోపాల్ యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలన్నారు. సమావేశంలో మహేందర్ గౌడ్, సిలివేరు బాలరాజు గౌడ్, నాగిర్తి రాజిరెడ్డి, కేదారి, రాంజీ నాయక్, విఠల్ నాయక్, ఇంజ నరేష్, ఐరేని నవీన్ పాల్గొన్నారు.

పెద్దల పట్ల గౌరవ, మర్యాదలు నేర్పాలి

- ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి



మాట్లాడుతున్న గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి

మోత్కూరు : విద్యార్థులకు విద్యతో పాటు పెద్దల పట్ల గౌరవ, మర్యాదలు నేర్పాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరులోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ ఇంగ్లిష్ మీడియం ఆవరణలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులను 2023–24 విద్యా సంవత్సరానికి గాను గత నెలలో ఐఐటీ ఫౌండేషన్ నిర్వహించిన పరీక్షల్లో 180 మంది ఈ పాఠశాల విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థుల్లో ఆరుగురికి గోల్డ్ మెడల్, ఐదుగురికి సిల్వర్ మెడల్స్ సాధించిన వారికి శనివారం ప్రదానోత్సవం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనాథ్, వెలాసిటి ఎడ్యుకేషన్ సొల్యూషన్ సీఈఓ రమణ, కృష్ణ, పాఠశాల కరస్పాండెంట్ కొణతం నాగార్జున్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

లెక్చరర్ ఎంట్రెన్స్‌లో ఉత్తమ ర్యాంకు

వలిగొండ : టీఎస్పీఎస్సీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పాలిటెక్నిక్ లెక్చరర్ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలల్లో వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మోటే శ్రీనివాస్ రాష్ట్ర స్థాయిలో 5వ ర్యాంక్ సాధించినట్లు శనివారం తెలిపారు.

నేడు చౌటుప్పల్‌కు మంద కృష్ణ మాదిగ రాక

చౌటుప్పల్ : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదివారం చౌటుప్పల్‌కు రానున్నారని ఆ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి తెలిపారు.

కాంగ్రెస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : భువనగిరి ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్ కోరారు. శనివారం పట్టణ కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, భారత లవకుమార్, మర్రి నర్సింహారెడ్డి, అంబరీష్‌రెడ్డి, కాసుల అంజయ్య, నోముల మమత, రమేశ్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

బొమ్మలరామారం : మండలంలోని బీఆర్ఎస్ మండల నాయకులు మైలారం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ వడ్లకొండ అరుణ ఆనంద్‌చారి ఆధ్వర్యంలో శనివారం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కార్యక్రమంలో మల్లేష్, బండ వెంకటేష్, సరియా నాయక్, మాదిరెడ్డి రాంరెడ్డి,రవీందర్ రెడ్డి,మచ్చ సుదర్శన్ గౌడ్, జగదీష్ గౌడ్,బల్‌రామ్ గౌడ్, శ్రీరాములు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

సంస్థాన్ నారాయణపురం: దుబ్బలలోని అన్నపూర్ణేశ్వరి ఆశ్రమం నుంచి సంస్థాన్ నారాయణపురం వరకు ఈ నెల 23న నిర్వహించే హనుమాన్ విజయోత్సవ శోభాయాత్ర కరపత్రాన్ని శనివారం ఆశ్రమం శంకరానంద స్వామి సంస్థాన్ నారాయణపురంలో యువజన సంఘాలతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో హనుమాన్ భక్త బృందం పాల్గొంది.

గూడూరులో ఫ్లాగ్ మార్చ్

బీబీనగర్: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండలంలోని గూడూరు గ్రామంలో శనివారం కేంద్ర పోలీస్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును స్వేచ్ఛా యుతంగా వినియోగించుకోవాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏసీపీ రవి కిరణ్‌రెడ్డి, సీఐ రాఘవేందర్, ఎస్ఐ రమేష్ పాల్గొన్నారు.

యువతలో మార్పు రావాలి



అవగాహన కల్పిస్తున్న జడ్జి రామనర్సయ్య

బీబీనగర్: ఓటు వినియోగంపై యువతలో మార్పు రావాలని జడ్జి కందుల రామనర్సయ్య అన్నారు. మండలంలోని గురుకుల మహిళా ఆర్మీ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అంశాలపై విద్యార్థులకు నిర్వహించిన అవగహన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. న్యాయ వ్యవస్థలు, రాజ్యాంగం, చట్ట బద్ధమైన వాటి పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లోనే ఉందన్నారు. సమాజంలో వస్తున్న మార్పులను గమనిస్తూ భవిష్యత్ తరాలకు మేలు కలిగే విధంగా యువత కీలక పాత్ర పోషించాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పాండురంగ శర్మ, కేఆర్ జస్టిస్ ఫోరం కన్వీనర్ సత్యం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విజయలక్ష్మి, స్రవంతి, ప్రతిభలు పాల్గొన్నారు.

తెలంగాణలో రాక్షస పాలన కొనసాగుతుంది



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సునిత

బొమ్మలరామారం : తెలంగాణలో రాక్షస పాలన కొనసాగుతోందని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునిత అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలో శనివారం బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా పాలనను గాలికొదిలేసిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్ గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మచ్చ శ్రీనివాస్‌గౌడ్, గూదే బాల్ నర్సింహ, వెంకటేష్ గౌడ్, గుర్రాల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

పాస్ పుస్తకాలను రద్దు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న దేశ్‌ముఖి గ్రామస్తులు

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధి దేశ్‌ముఖిలోని 1,9 సర్వేనెంబర్లలో అక్రమంగా జారీ చేసిన పాస్ పుస్తకాలను రద్దు చేయాలని కోరుతూ గ్రామస్తులు శనివారం డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు దుర్గం స్వప్న నరేశ్, దుర్గం రాజు, ఎంపీటీసీ చిల్లర జంగయ్య, సూకల అశోక్, గుండాల రాజారాం, దుర్గం కృష్ణ, దుర్గం శ్రీశైలం, దుర్గం జంగయ్య, దుర్గం మశ్చేందర్, లింగస్వామి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ పరిధిలోని ఆరెగూడెంలో గుండెపోటుతో మరణించిన దేవర శ్రీశైలం మృత దేహానికి శనివారం కాంగ్రెస్ మండల నాయకులు నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.10 వేల చొప్పున మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం నాయకులు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, బుర్ర లక్ష్మినర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న, నాయకులు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, అన్నెపు పద్మ, బద్దం నాగార్జున్‌రెడ్డి, సైదమ్మ పాల్గొన్నారు.

నేడు విద్యార్థులతో పరిచయ కార్యక్రమం

భువనగిరి : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రథమ సంవత్సరం విద్యార్థులతో ఆదివారం పరిచయం కార్యక్రమం నిర్వహించనున్నట్లు భువనగిరి కేంద్రం కో ఆర్డినేటర్ జి.రమేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తరగతుల నిర్వహణ, పరీక్షల విధానం, యూనివర్సిటీ అధికారులు ఇచ్చే స్టడీ మెటీరియల్ గురించి అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు. భువనగిరిలోని శ్రీ లక్ష్మీనర్సింహ్మ స్వామి డిగ్రీ కళాశాలలో నిర్వహించే కార్యక్రమానికి విద్యార్థులు హాజరుకావాలని కోరారు.

చదువు లేకుంటే జీవితం అంధకారమే

- రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం, చిత్రంలో మున్సిపల్ చైర్మన్ రాజు

చౌటుప్పల్ : చదువు లేకుంటే ప్రతి మనిషి జీవితం అంధకారమేనని రిటైర్డ్ కలెక్టర్ లక్ష్మీకాంతం తెలిపారు. విద్య ద్వారానే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. పట్టణ కేంద్రంలోని ట్రినిటీ హైస్కూల్‌లో శనివారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. యూకేజీ నుండి ఒకటవ తరగతికి వెళ్తున్న విద్యార్థులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. చిన్నారులు ఆట, పాటలతో అలరించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుతో కలిసి వేడుకలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ ఉజ్జిని మంజుల, కౌన్సిలర్ కాసర్ల మంజుల పాల్గొన్నారు.

బంగారిగడ్డలో..

చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలు ఎంతగానో దోహదం చేస్తాయని జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ యశోధ తెలిపారు. పట్టణ కేంద్రంలోని బంగారిగడ్డ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ చంద్రశేఖర్, సీడీపీఓలు శైలజ, వవంత, ఏసీడీపీఓ సమీర, సూపర్‌వైజర్ శోభారాణి, ఎండి.సఫియా, వి.సుజాత, నజీమున్నిసా పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం వార్షికోత్సవాల్లో భాగంగా గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీటీచర్లు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

రాజాపేట : ఈదురు గాలులతో కూడిన వర్షానికి పంటలు దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కీర్ రాజేందర్ రెడ్డి కోరారు. కిసాన్‌మోర్చా మండల అధ్యక్షుడు మెండు భగవాన్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండలంలోని జాల గ్రామంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు భూక్యా శ్రీనునాయక్, బాల్‌రెడ్డి, గుజ్జ రామచంద్రం, గాండ్ల నర్సింగరావు, పారుపల్లి సంజీవరెడ్డి, బూర్గు శేఖర్ రెడ్డి, రాజం నాగేష్, కర్ణాకర్ పాల్గొన్నారు.

ప్రజా సేవ చేసేందుకే ముందుకు వస్తున్నా

- కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి



గుట్టలో పండ్ల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న కిరణ్‌కుమార్‌రెడ్డి, పక్కన విప్ బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట: భువనగిరి పార్లమెంట్ ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు వస్తున్నానని ప్రజలంతా ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అండగా ఉండేందుకు, వారి సమస్యలను పరిష్కరించేందుకు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకు ముందు కొత్త గుండ్లపల్లి శ్రీదుర్గాదేవి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హెర్ సెల్యూన్‌లో ఓటర్‌కు కట్టింగ్ చేసి, కొబ్బరి బోండాలు కొడుతూ వినుత్న ప్రచారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, నీలం పద్మ, కానుగు బాలరాజుగౌడ్, బందారపు భిక్షపతిగౌడ్, ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్లు ముక్కెర్ల మల్లేష్ యాదవ్, గుండ్లపల్లి వాణి, గౌళికార్ అరుణ తదితరులున్నారు.

నియోజకవర్గ పునరుద్ధరణకు పాటుపడతాం

రామన్నపేట : డీలిమిటేషన్‌లో రద్దయిన రామన్నపేట నియోజకవర్గం పునరుద్ధరణకు పాటుపడతామని భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్‌అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వ్యాపారస్తులను కలిసి ఓటు అభ్యర్థించారు. అనంతరం సుభాష్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో మాజీఎమ్మెల్సీ పూల రవీందర్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి మందడి రవీందర్ రెడ్డి, గంగుల వెంకటరాజిరెడ్డి, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, పున్న జగన్మోహన్, ఎండీ రెహాన్, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, వనం హర్షినీచంద్రశేఖర్, మదూరి జ్యోతీ, గుత్తా నర్సిరెడ్డి, కక్కిరేణి విజయ్, చిల్లర కైలాసం పాల్గొన్నారు.

ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

ఆలేరురూరల్ : ఎంపీగా ఆశీర్వదించండి ఆలేరు ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతో కలిసి ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రచారంలో హేర్‌కంటింగ్, చేస్తూ, హోటళ్లలో చాయ్ చేస్తూ, పండ్ల బండి దగ్గర ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపిపి అశోక్, సాగర్‌రెడ్డి, ఎజాజ్, వెంకటేశ్వర్లు, సునీత, శ్రీనివాస్‌రెడ్డి, నీలం పద్మ, వెంకటస్వామి, ఉట్కూరి సురేష్, లోకేష్, జాహంగీర్, ఆజయ్, రమేష్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనమైన కొల్లూరు జెడ్పీహెచ్ఎస్ 1990-91 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు - ఆలేరు రూరల్

ఘనంగా చిరుమర్తి జన్మదిన వేడుకలు

రామన్నపేట : నకిరేకల్ మాజీఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య జన్మదిన వేడుకలను శనివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. సుభాష్‌సెంటర్‌లో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నార్కట్‌పల్లిలో ఆయనను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, ఎంపీటీసీ గొరిగె నర్సింహ, వేమవరపు సుధీర్‌బాబు, బందెల రాములు, బొక్క మాధవరెడ్డి, కమ్మంపాటి శ్రీనివాస్‌గౌడ్, పోతరాజు సాయి, సాల్వేరు అశోక్ పాల్గొన్నారు.